ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -132 | పేజీలు - 8 | వెల - 03/- | ఆదివారం 24 ఆగస్టు 2025




# వైసీపీ భూతాన్ని భూస్థాపితం చేయాలి

**రాష్ట్రం అభివృద్ధికి వారే అడ్డుతగులుతున్నారు**
**ప్రతిపక్ష పాత్ర దక్కకపోవడంతో విషం చిమ్ముతున్నారు**
**స్వర్ణాంధ్ర సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలి**
**పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో సిఎం చంద్రబాబు**

కాకినాడ, **ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్**
వదల బొమ్మాళీ అంటున్న వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగు కోసం కూడా పది తరాల ముందు ఆలోచించాలన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కకపోవడంతో, అందుకే బయట విషం చిమ్ముతున్నారు. కారు కింద సొంత కార్యకర్త పడినా పట్టించుకోరు. నెల్లూరు వెళ్లి మార్ఫింగ్ ఫొటోలతో ప్రచారం చేశారు. అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. అమరావతికి నిధులు ఇవ్వొద్దని అందరికీ లేఖలు రాశారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తయారు చేస్తాం. అమరావతి, విశాఖ, తిరుపతిని మహానగరాలుగా మారుస్తాం అన్నారు పెట్టుబడులు పెట్టేందుకు వస్తే ఎవరైనా ఆహ్వానిస్తారు. వైకాపా నేతలు మాత్రం పెట్టుబడిదారులను బెదిరిస్తారు. వైకాపా హయాంలో నకిలీ వ్యక్తులకు దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. పింఛన్లు అర్హులకే అందాలి.. అనర్హులకు కాదు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీసేలా విషప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం.. వాళ్లది క్రిమినల్ రాజకీయం అని చంద్రబాబు వైకాపా తీరుపై మండిపడ్డారు.. మిగతాది 2లో...



# మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

## ట్రంప్ ఆంక్షలపై జైశంకర్ రియాక్షన్

**మాకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి**
**పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్**
**ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు**
**ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్**


2లో.

# రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

**అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్**
**ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన**
**గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని**
**సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి**


2లో.

## తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం



2లో.

**తెలంగాణలో స్థానిక సమరం...**
**బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!**
**రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు**
**బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక**
**42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం**

# అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణం

- **టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు**
- **14 నెలల్లోనే రూ.1.86 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ**
- **తమ ఐదేళ్ల పాలనలో చేసిన అప్పులో ఇది 56 శాతమని వెల్లడి**

**ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్**
ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ఆదాయం తగ్గిపోయి అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన ఆరోపించారు. అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆరోపించారు. కాగ్ లెక్కల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని వివరిస్తూ, టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల కాలంలోనే రూ.1,86,361 కోట్ల అప్పు చేసిందని జగన్ పేర్కొన్నారు. మిగతాది 2లో...




2లో.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

**అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి**
**-తప్పకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా**
**అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్**

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

**వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**

హైదరాబాద్, **ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్** ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. మిగతాది 2లో...



# ఏపీ మంత్రులకు చంద్రబాబు ర్యాంకులు..


2లో.

**ఫైల్ క్లియరెన్స్ ఆధారంగా ర్యాంకుల కేటాయింపు**
**మొదటి స్థానంలో మంత్రి రామానాయుడు**
**చివరి స్థానాల్లో కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్**

# 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

**కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి**
**మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ**
**మల్కాజిగిరి సమస్యలపై చర్చ**

హైదరాబాద్, **ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్** : బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిగతాది 2లో...



# వైసీపీ భూతాన్ని భూస్థాపితం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజల సహకారం, భాగాస్వామ్యంతోనే దీనిని సాధించగలమని అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. దీనిని విస్మరించడం వల్లనే అంటు- వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇందుకు ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అన్నారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ.. చెత్త మాత్రం తీయలేదు. ప్రజారోగ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తాం. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నాం. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పెద్దాపురంలో

100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. సంపద సృష్టించడం.. ఆదాయాన్ని పెంచడం మాకు తెలుసు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదు. నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారు.. చేసి చూపించాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యింది. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో నగదు జమచేస్తున్నాం. రాష్ట్రంలో 40వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు. ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్ని వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నాం. పీ-4 ద్వారా పేదప్రజలను ఆదుకుంటు-న్నాం. పేదలపై పన్నుల భారం తగ్గించాలని కేంద్రం యోచిస్తోందని సీఎం తెలిపారు. వైకుంఠపాళి ఆటలు మన రాష్ట్రానికి వద్దు. మనకు అభివృద్ధి కావాలి.. పేదరికం పోవాలి. పేదవాళ్లకు సాయం చేసేందుకు మార్గదర్శులు ముందుకు రావాలి. పెద్దాపురం నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. ఎన్నికల ముందు పింఛన్ల పేరుతో ఎండల్లో తిప్పి వృద్ధుల మరణానికి కారణమయ్యారు. కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ఎగతాళి చేశారని, వాటిని అమలు చేయడం సాధ్యం కాదన్నారని, అయితే తాము వాటిని అమలు చేసి చూపించామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో ప్రతిఒక్కరి మొహంలో ఆనందం చూడాలని కోరుకుంటు-న్నట్టు- తెలిపారు. ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది కానీ చెత్త ఎత్తే కార్యక్రమం చెయ్యలేదు. కూటమి ప్రభుత్వం ఏడు నెలలుగా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇంట్లో చెత్త బయట పడేయటం వలన అంటూ వ్యాధులు ప్రభలుతున్నాయి. అక్టోబర్ రెండో తేదీలోపు 85టన్నుల చెత్తను సేకరిస్తాం. టీ-డీపీ, జనసేన, బీజేపీ కలిసి ఏర్పాటు- చేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. 2047 నాటికి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి మొహంలో ఆనందం చూడాలి

# మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

న్యూఢిల్లీ, **ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్** : రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని

విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.

మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

బెంగళూరు,**ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్** :

ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని

రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోపలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

# 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని

ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమెంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు.అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు- చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

# అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణం

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన మొత్తం అప్పులో ఇది 56 శాతానికి సమానమని ఆయన పోల్చి చెప్పారు. ఎన్నికల ముందు రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని, అప్పులను తగ్గిస్తామని హామీ ఇచ్చిన టీడీపీ కూటమి, ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఇంత భారీగా అప్పులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.

రాష్ట్ర ఆదాయ వృద్ధి రేటుపై కూడా జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత రాబడుల (పన్ను, పన్నేతర) వృద్ధి కేవలం 3.08 శాతంగానే నమోదైందని తెలిపారు. దేశ జీడీపీ వృద్ధి 9.8 శాతంగా, కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతంగా ఉన్నప్పుడు, రాష్ట్ర ఆదాయ వృద్ధి ఇంత తక్కువగా ఉండటం ఆర్థిక మందగమనానికి సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 12.02 శాతం వృద్ధి చెందుతోందని ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఈ లెక్కలు చెబుతున్నాయన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) మొదటి నాలుగు నెలల్లో కూడా పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని జగన్ విమర్శించారు. వినియోగానికి సూచికలైన జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని ఆయన వివరించారు. రాబడులు పడిపోవడం, అప్పులు ఖగోళ వేగంతో పెరగడం చూస్తుంటే, ప్రభుత్వం తన పాలనా విధానాలపై తీవ్రంగా పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని జగన్ హితవు పలికారు.

# రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

న్యూఢిల్లీ, **ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్** :

భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు.అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు.భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

(మొదటి పేజీ తరువాయి)

ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ-టీ-లో -క్రై-మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్పు అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

# తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం

, **ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్** :

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరఫున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది.రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది.ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.

# ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**




**నంద్యాల క్రైం, ఆగస్టు 23, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి ,ప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు అయిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకొని నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు శనివారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో జన్మించి వారాలు చేసుకుంటూ కష్టపడి చదివి ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి కావడం జరిగింది. ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకోవడంతో పాటు యోధుడిగా, న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, రచయితగా, రాజనీతిజ్ఞుడిగా, విశేష ప్రతిభాశాలిగా కీర్తి గడించాడు. 1921 అక్టోబర్ 29 న స్వరాజ్య అనే దినపత్రికను ప్రారంభించాడు. కొద్ది కాలంలోనే తెలుగు, తమిళ భాషలలో మంచి ఆదరణ పొందేలా కృషి చేశాడు. 1928లో మద్రాసులో సైమన్ కమిషను బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని, తుపాకికి ఎదురు నిలిచి, కాల్చమని సవాలు చేసాడు. ఆయన ధైర్యసాహసాలకు మెచ్చి ఆంధ్ర ప్రజలు ఆయనకు ఆంధ్ర కేసరి అనే బిరుదునిచ్చి గౌరవించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి, ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# గౌడ్స్ఆత్మీయ అనురాగాల బంధాలు గౌడ్స్

**ఓర్వకల్లు ప్రతినిధి,, ఆగస్టు 23,,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆత్మీయ అనురాగాల బంధాలు పెంచుకొని కలిసి మెలసి విద్యా వ్యాపార రాజకీయ వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షింస్తూ, ఆగస్టు 24వ తేదీ గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, యాతన శ్రీశయన, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించడం గ్రూపులో మనం చూస్తున్నాం, అలాగే ఈ కార్యక్రమానికి బీసీ వర్గానికి చెందిన కర్నూలు జిల్లా పూజ్యులు పెద్దలు మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి గౌడ్ బీసీ వర్గానికి చెందినవార కాదా అయితే ఎందుకు ఈ ఆహ్వానం రాలేదు, పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు బీసీ వర్గానికి చెందిన వార కాదా అయితే ఎందుకు ఈ ఆహ్వానం రాలేదు, ఈ కార్యక్రమంలో ఎందుకోసం తలపెట్టారు తెలియదు, ఇందులో ప్రధానమైనది ఐదు ఉప కులాలు కానీ ఈ ఉపకులాల కు సంబంధం లేని వాళ్లు కూడా ఇందులో ఇన్వాల్వ్ అయి ఉన్నారు, మనకు వారికి సంబంధం ఏమిటి అని నేను ప్రశ్నిస్తున్నాను, ఈ కార్యక్రమం ఎందుకోసం తలపెట్టారో తెలియదు కానీ వీళ్ళ దృష్టిలో ఈ ఐదు ఉప కులాలను ఒక తాటి పైకి తెచ్చి వాళ్ళ రాజకీయం లబ్ధి కోసం ఈ పబ్లిక్ సిటీ చేసి చూపించి వారి అవసరాలను గడుపుకోవడం కోసం ప్రయత్నం లో ఒక భాగం అనే అనుమానాలు ప్రేరేపి తేలుతున్నాయి, సోదరులారా ఆలోచించండి 24వ తేదీన జరిగే ఈ కార్యక్రమాన్ని బాయికయ్ చేయండి వీడియో గౌడ్ సంఘం అధ్యక్షుడు కోడుమూరు ఈ శ్రీనివాస్ గౌడ్ కోడుమూరు

# సిపిఐ అగ్రనేత సురవరం మృతి అత్యంత బాధాకరం

**సుధాకర్ రెడ్డి మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



**శ్రీ సత్య సాయి ప్రతినిధి, ఆగస్టు 23, (రిపబ్లిక్ న్యూస్):**
సిపిఐ అగ్ర నాయకులు మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణం అత్యంత బాధాకరమని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి మృతి పై ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారు సంతాపం తెలిపారు. విద్యార్థి నాయకుడి నుంచి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా,పార్లమెంట్ సభ్యునిగా ఆయన ప్రజల కోసం అహర్నిశలు పనిచేశారని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల్లో నిర్మాణాత్మక అభివృద్ధికి ఆయన సేవలు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. ఆయన జీవితామంతా ప్రజా ఉద్యమానికే పాటుపడ్డారని ,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై రాజీలేని పోరాటం చేసిన వ్యక్తి సురవరం సుధాకర్ రెడ్డి అని వారు కొనియాడారు.

# మాతృ మరణాలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

## డా.ఈ.బి.దేవి .డి యం హెచ్ ఓ

**అనంతపురం మెడికల్, ఆగస్టు 23, (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన జూలై మాసంలో జిల్లాలో జరిగిన 6 శిశు మరణాలు ఇద్దరి మాతృమరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు , శిశు మరణాలు నివారించాలని లేని పక్షంలో అందుకు కారకులను గుర్తించి తగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మాతృ మరణాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రమాదకార లక్షణాలు ఉన్న గర్భిణి స్త్రీలను గుర్తించి ఇప్పటి అప్పుడు వారితో పాటు వారి తల్లిదండ్రులకు సైతం అందుబాటులో ఉండి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సుఖప్రసవం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాలలో మూఢనమ్మకాల వల్ల గర్భిణిల ఆరోగ్యం, పిల్లల ఆరోగ్యం ప్రమాదాలలో పడుతుందని వైద్య పరంగా ఎంతో అభిరుచి చెందిన ఈ రోజులలో కూడా మూఢనమ్మకాలు పాటించడం తగదన్నారు వారిని చైతన్య పరచడం మన భాధ్యత



అన్నారు. ముఖ్యంగా శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని మరో సారి అలాంటికారణం తో మరో మరణం జరగకుండా వైద్యులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా అత్యంత జాగ్రత్తగా ఆరు వారాల నుండి ఆరు నెలలు పాటు తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు.మాతృ మరణాలను నివారించడానికి వైద్య శాఖ లో ఉన్న సూపర్వైజరీ సిబ్బంది కూడా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఐ సి డి యస్. ప్రాజెక్టు వారు గర్భిణీ స్త్రీలకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేసించారు.ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు వైద్యసేవలు అందించాలని కోరారు. అలాగే రక్త హీనత వున్నా గుండె సంబంధిత సమస్యలు వున్నా తక్కువ ఎత్తు తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా బిడ్డ పెరుగుదల లేకపోయిన హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని ఆదేశించారు . ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్ వైద్య సిబ్బందికి గర్భిణీ స్త్రీలకు తల్లి, బిడ్డ కు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ డేవిడ్ సిల్వం రాజు మాట్లాడుతూ శిశు మరణాల విషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశువు ఐన నెలలు నిండక పుట్టిన లేదా తక్కువ బరువుతో పుట్టిన శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతున్న యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.యుగంధర్, మత్తు మందు నిపుణులు, డాక్టర్ నవీన్ కుమార్,చిన్నపిల్లల నిపుణులు డాక్టర్ ప్రణీత్, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ పద్మశ్రీ, డి పి హెచ్ ఎన్ ఓ ప్రమీలా దేవి ,హేమలత ఐ సి డి యస్ ,సి డి పి ఓ లు అనురాధ,ఉమాశంకరమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ అధికారికి డిఎస్పి తో సన్మానం




**ఓర్వకల్లు ప్రతినిధి,, ఆగస్టు 23,,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండల హ్యూమన్ రైట్స్ మండల ప్రెసిడెంట్ కోటేశ్వరరావు కి స్పెషల్ పోలీస్ డిఎస్పి మహబూబ్ బాషా, హ్యూమన్ మండల ప్రెసిడెంట్ కోటేశ్వరరావు డి.ఎస్.పి సన్మానం చేశారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ఏడు మందికి జరిమాన

**ఇద్దరికి వారం రోజులు జైలు శిక్ష**

**ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**నంద్యాల క్రైం, ఆగస్టు 23, (రిపబ్లిక్ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా అందరూ పనిచేయాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో శనివారం నంద్యాల పట్టణ కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ మద్యం సేవించి ఉండి రోడ్డుపైన వాహనాలు నడుపుతూ పట్టుబడిన 09 మందిని విచారించి స్వాధీనంలోనికి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టు నందు చార్జి షీట్ దాఖలు చేసి గౌరవ నంద్యాల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఇద్దరు వ్యక్తులకు వారం రోజులు జైలు శిక్ష వేయడంతో పాటు 07 మందికి 39,000/- జరిమాన విధించడం జరిగింది. నంద్యాల ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించారు. నంద్యాల పట్టణ కేంద్రంలో ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

# అవినీతిలో కూరుకు పోతున్న నారాయణఖేడ్ నియోజకవర్గం,

**అన్ని బ్యాంకులలో దళారుల వ్యవస్థ ఏర్పడి,బ్యాంకులో లోన్ విప్పిస్తామని ఓ వృద్ధ మహిళా దగ్గర కమిషన్లు తీసుకొన దళారి మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ పట్టణంలోని ఓ బ్యాంకులో లోన్ విప్పిస్తామని ఓ వృద్ధ మహిళా దగ్గర కమిషన్లు తీసుకొని కాంగ్రెస్ నాయకులు ఈ ప్రభుత్వం ఏర్పడిన నుండి ప్రభుత్వ నాయకుల అండతో కమిషన్ను తీసుకొని బ్యాంకులలో లోన్లు ఇప్పిస్తామని మభ్యపెడుతూ, లబ్ధిదారుల దగ్గర కమిషన్లు ఒక రేంజ్ లో వసూలు చేస్తున్నారు. మోసపోయిన మహిళ ఆమె యొక్క ఆవేదనను నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి కి చెప్పుకొని ఈ దొంగ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న మోసాలను ఎండగట్టాలని ఆమె యొక్క ఆవేదనను తెలిపారు. దీనికి స్పందించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని బ్యాంకులలో దళారుల వ్యవస్థ ఏర్పడి ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని ఈ వ్యవస్థను ఈ కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహిస్తున్నారని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కమీషన్ల ప్రభుత్వమని ఈ కమిషన్లు ఈ వ్యవస్థ గ్రామస్థాయిలో ప్రజలను కూడా పీడిస్తున్నాయని తెలిపారు.

# ప్రజా రిపబ్లిక్ న్యూస్ కథనాన్ని చదివి క్షమాపణ చెప్పిన మోర్గి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సువర్ణ




ప్రజా రిపబ్లిక్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలగిద్ద మండలంలోని మోర్గి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సువర్ణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని స్టోర్ రూం లో ఉంచి అవమానించారనే ఆరోపణల నేపథ్యంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల తుకారం ఉమాసింగ్ భీమా సేనపాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సువర్ణ స్పందిస్తూ %-% "నేను ఎలాంటి అవమానకరమైన చర్య చేయలేదు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహానుభావుడు, మనందరికీ ప్రేరణ. ఆయన సాక్షిగా చెబుతున్నాను, ఎలాంటి పొరపాటు జరిగి ఉంటే మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నాను" అని పేర్కొన్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ రవి సింగ్ రాథోడ్ గోరక్ శంకర్ రాజు యువజన సంఘం నాయకులు ఈ విషయాన్ని గమనించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.

# ఎస్జీఎఫ్ క్రీడా పోటీలో రాణించిన మాసాన్ పల్లి విద్యార్థులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం కృష్ణాపూర్ పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మాసాన్ పల్లి విద్యార్థులు రాణించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను మండల విద్యాధికారి శ్రీనివాసులు పరిచయం చేసుకొని వారిని ప్రోత్సహించారు. విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

# అవినీతి గురుకులం ప్రిన్సిపల్‌పై విచారణ

# తూతూ మంత్రంగా విచారణ జరిపిన అధికారి

**ప్రిన్సిపల్‌కే వత్తాసు.. కారులో ఇంటికి తీసుకెళ్ళిన విచారణ అధికారి - విద్యార్థుల భద్రతపై నెలకొన్న ఆందోళన**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలో కొనసాగుతున పెద్దశంకరంపేటకు చెందిన మహాత్మాజ్యోతిబా పూలే బీసీ గురుకులంలో గురుకులాల రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరరీ తిరుపతి శు క్రవారం రాత్రి విచారణ జరిపారు. ప్రిన్సిపల్ అక్రమాలు, విద్యార్థులకు అనారోగ్యాలు, నాణ్యతలేని భోజనం, అధ్వాన్న స్థితిలో కొనసాగుతున్న గురుకులం దుస్థితిపై పత్రికల్లో వచ్చిన కథనాలు, ఎమ్మెల్యే సంజీవరెడ్డి గురుకులాన్ని తనిఖీ చేసి ప్రిన్సిపల్ శ్రీనివాస్ వైఖరిపై ఆగ్రహించి తొలగించాలని ఆర్సీవోను ఆదేశించిన అంశాలపై విచారణకు వచ్చారు. కాగా డిప్యూటీ సెక్రెటరీకి ప్రిన్సిపల్‌తోపాటు, పీఈటీ రామారావు మరో ఇద్దరు ఉపాధ్యాయులు తప్పుడు సమాచారం ఇవ్వడమే కాకుండా ప్రశ్నించే విద్యార్థులకు దాడులకు పాల్పడే గ్రూప్‌గా ఉన్న కొందరు విద్యార్థులతో ప్రిన్సిపల్ మంచోడంటూ చెప్పించారని తెలిసింది. కాగా డిప్యూటీ సెక్రెటరరీ విద్యార్థులను రహస్యంగా విచారించి వివరాలు తెలుసుకోవాల్సింది పోయి బహిరంగంగా అడగడంతో ఎవ్వరూ ప్రిన్సిపల్ దురాగతాలను చెప్పేందుకు భయపడ్డారు. విచారణ అధికారి కూడా అంతా బాగుందంటూ విచారణ ముగించి రాత్రిని ప్రిన్సిపల్‌ను పాఠశాల నుంచి తన కారులో తీసుకెళ్ళారు. మొత్తమ్మీద గురుకులాల ఉన్నతాధికారి సూచనమేరకు ప్రిన్సిపల్‌ను కాపాడేందుకు విచారణ మమ అనిపించారని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఈ ప్రిన్సిపల్, వత్తాసు పలికే పీఈటీ, అద్యాపకులు ఉంటే విద్యార్థుల చదువు, భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు.



**గుత్తి ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో ఫుట్బాల్ గ్రౌండ్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన ర్ల భవనంలో అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణంబా ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు 153వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు,అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ పూల మాల వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ వీరు ప్రకాశం జిల్లా కు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు. చిన్న తనము నుండి న్యాయ వాది కావా లనే ఆశయంతో కష్ట పడి లా పట్టా పుచ్చుకున్నారు. సైమం కమిషన్ ఉద్యమం లో ఒక ఉద్యమ కారుడు చనిపోయినప్పుడు ,ఆ మరణించిన వ్యక్తి దగ్గరకు వెళ్ళడానికి ఎవరికి అనుమతి లేదు. ఆయన ధైర్య సాహసాలకు మెచ్చి ఆంధ్ర ప్రజలు వారికి ఆంధ్ర కేసరి అని బిరుదు నిచ్చి గౌరవించారు. కొన్ని అభియోగాలు కారణంగా వీరు క్రమంగా రాజకీయ పార్టీల కు దూరమౌతు హరిజనుల సమస్యలపై దృష్టి సారించి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు అని అదనపు కార్య దర్శి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామ్ మోహన్,ఫక్రుద్దీన్, షైక్షా వలి,వెంకటేష్, హస్సన్ అహ్మద్,చెన్నారెడ్డి, నారాయణ శెట్టి,దేవదాస్, శామ్యూల్, రామ్ దాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

# రహదారులపై ఆక్రమణల తొలగింపు

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

**- ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే అడ్డంకులపై ప్రత్యేక డ్రైవ్**





**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 23(రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు నగరంలోని రహదారులపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్న తోపుడు బండ్లు, హోర్డింగులు, బోర్డులు, స్టాల్స్, వాహనాలను తొలగించేందుకు శనివారం నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. నగర వీధుల్లో అనధికారికంగా నిలిపి ఉంచిన తోపుడు బండ్ల కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని, ప్రమాదాల అవకాశం పెరుగుతోందని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం కోసం, రహదారి భద్రత కోసం ఈ డ్రైవ్ చేపట్టామని తెలిపారు. రోడ్లపై ట్రాఫిక్‌కు అడ్డంగా ఉన్న తోపుడు బండ్లు, అనధికారిక స్టాళ్లు వెంటనే తొలగించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కర్నూలును స్వచ్ఛంగా, క్రమబద్ధంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఉత్తమ విద్యార్థినులకు నగదు, ప్రశంసా పత్రాలు



**పుంగనూరు ప్రతినిధి ఆగష్టు 23 రిపబ్లిక్ న్యూస్ :**

మండలం లోని బత్తలాపురం కు చెందిన చౌడేపల్లి మండలం, గడ్డంవారిపల్లి గ్రామపంచాయతీ బత్తలాపురానికి చెందిన భవ్యశ్రీ, రెడ్డిరాణి అను ఇద్దరు పిల్లలకు క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ ఫౌడేషన్ వారు 2024-25 ఆర్థిక సంవత్సరం లో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారికి పదివేలు స్కాలర్షిప్ మరియు ప్రశంసా పత్రము అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీదర్ చాయకూరి ఐ. ఏ. యస్., సబ్ కలెక్టర్ కార్యాలయం లో అందజేశారు. ఈ కార్యక్రమం లో డివిజినల్ మేనేజర్ జగదీష్, ఏరియా మేనేజర్ హనుమంతు,సుక్కన్న, బ్రాంచ్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ రావడం కోసం పూజాభిషేకాలు



**పుంగనూరు ప్రతినిధి**
**23 ఆగస్టు (రిపబ్లిక్ న్యూస్)**

చౌడేపల్లి మండలంలోని పుదిపట్ల గ్రామపంచాయతీ నాయకులచే పుదిపట్ల ఉన్న పంచలింగేశ్వర స్వామి ఆలయంలో ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ రావాలని ఆయన పేరు మీద స్వామివారికి అభిషేకము విశిష్ట పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం రెడ్డి, జడ్పిటిసి దామోదర్ రాజు, మాజీ బోయకొండ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, మాజీ జెడ్పిటిసి రుక్మిణమ్మ, సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు వెంకటరమణ, ఓబుల్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, రెడ్డప్ప రెడ్డి ,అనుప్రియ, విజయ్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టంగుటూరు ప్రకాశం పంతులుకి నివాళి



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 23, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరం నందు నిర్వహించిన ఆంధ్ర కేసరి కీ.శే టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చైర్పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ బలమైన సంకల్పం కలిగి ఉంటే ఏదైనా సాధించవచ్చని సమాజానికి తెలియచేసిన మహోన్నత వ్యక్తి ప్రకాశం పంతులన్నారు. స్వాతంత్ర సమర%శీ%లో సైమన్ గో బ్యాక్ ఉదయంలో ఎనలేని ధైర్య సాహసాలు ప్రదర్శించి "ఆంధ్ర కేసరి బిరుదు పొందారని తెలియజేశారు. ఇలాంటి గొప్ప మహనీయుడి జీవితం మనకు ఆదర్శమని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ప్రకాశం పంతులు చేసిన కృషి వెలకట్టలేదన్నారు. వారు నడిచిన అడుగు జాడలు సడలని పట్టుదల ధృడ సంకల్పం ఇలా ఎన్నో అంశాలు మనం మన భావి తరాల వారు దిక్సూచిగా తీసుకుని వారి బాటలో నడవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పెద్దలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

## ఆర్డీవో కేశవ నాయుడు




**అనంతపురం మెడికల్, ఆగస్టు 23, (రిపబ్లిక్ న్యూస్):**

నగరంలోని ఆర్డీవో కార్యాలయంలో శనివారం ఆర్డిఓ కేశవ నాయుడు అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత లేని డాక్టర్లు వైద్యం అందించడం ద్వారా కూడా మరణాలు జరగడానికి కారణం అవుతున్నారని ఇలాంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీరిపై సరైన శిక్షలు వేయాలన్నారు. సంబంధిత అధికారులు హాస్పిటల్స్ పర్యవేక్షణ కూడా చేయాలని ఇంకెప్పుడు మరణాలు జరగకుండా చూడాలని కోరారు.

గుట్టు చప్పుడు కాకుండా బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. వీటిని అరికట్టాలని సూచించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల టీనేజ్ ప్రెగ్నెన్సీలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వీటిని కూడా అరికట్టాలంటే గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న టీనేజ్ ప్రెగ్నెన్సీ ఉన్న తల్లిదండ్రులుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తద్వారా తల్లిదండ్రులు చైతన్యవంతులు అవుతారని తెలియజేశారు. అనంతరం డ్రగ్ ఇన్స్పెక్టర్ మాధవి మాట్లాడుతూ అర్హత గల గైనకాలజిస్ట్ వ్రాసిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం వారికి మాత్రం ఏం టీ పి డ్రగ్స్ ఇవ్వాలని అలా కాకుండా అడిగిన వారికి అందరికీ మందులు ఇచ్చే మెడికల్ స్టోర్ యాజమాన్యం పై వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారాని హెచ్చరించారు. అనంతరం ఎన్జీవో ప్రెసిడెంట్ భానుజ బాల్య వివాహ రహిత భారతదేశం ఆడపిల్లగా నాకు బతికే హక్కు ఉంది అనే గోడ పత్రికలను ఆర్డీవో చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ సి.రుసేంద్రబాబు, ఏపీపి ఎం నాగేశ్వరి, ఆర్డిటి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, పీడియాట్రిక్స్ హెచ్ ఓ డి, డాక్టర్ రవికుమార్, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి, డాక్టర్ ప్రతిభా స్రవంతి, పెత్తలాజిస్ట్ హెచ్ ఓ డి డాక్టర్ దీప్తి, ఎన్జీవో రెడ్స్ సి బానుజ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ జి.మాధవి, యల్ సి పి ఓ సంధ్యారాణి,డెమో ఎం త్యాగరాజ్, వెంకటేష్, కిరణ్ కుమార్, మానిటరింగ్ కన్సలెంట్ ఆశరాణి తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర స్వేచ్ఛాంధ్ర

**కల్లూరు ప్రతినిధి,, ఆగస్టు 23,,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

శనివారం నాడు కల్లూరు మండలంలో స్వర్ణాంధ్ర స్వేచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వార్డ్ 41 వీకర్ సెక్షన్ కాలనీలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ పాణ్యం నియోజకవర్గం యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ కె పార్వతమ్మ వార్డ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు




# మండలపెద్దలతో కమిటీ మీటింగ్



**ఓర్వకల్లు ప్రతినిధి,, ఆగస్టు 23,,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండలం నందు శనివారం నాడు వినాయక చవితి సందర్భంగా ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ లో ఓర్వకల్లు మండలంలోని పెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించడం అయినది, మీటింగులో వివిధ గ్రామాల పెద్దలతో పాటు కర్నూలు రూరల్ ఇన్స్పెక్టర్ ఎం చంద్రబాబు నాయుడు, ఓర్వకల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, ఓర్వకల్ పోలీస్ స్టేషన్ ట్రైనింగ్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఓర్వకల్లు స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు

# గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ను

## మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**గుత్తి ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్)** గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణం స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టినటువంటి జక్కల చెరువు సూర్య ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలదండ వేసి ఇంకా మీరు ఉన్నత స్థాయికి ఎదిగి మంచి పదవులు అధిరోహించాలని అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గుత్తి మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు యాదవ్, బాచుపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు యాదవ్, వన్నెదొడ్డి నరేంద్ర యాదవ్, కొత్తపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజినేయులు యాదవ్, వన్నెదొడ్డి రామయ్య యాదవ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది...

# టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం ఆదర్శనీయం - స్ఫూర్తిదాయకం

**-జెసి శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురము కలెక్టరేట్,**
**ఆగస్ట్23,(రిపబ్లిక్ న్యూస్):**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, మన ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని వారి జీవితం స్ఫూర్తిదాయకం ఆదర్శనీయం అని అనంతపురం సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్ నందు మహనీయులు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి జెసి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రకాశం పంతులు చూపిన తెగువ, ధైర్యం నిరుపమానం అని, సైమన్ గో బ్యాక్ అంటూ బ్రిటీష్ వారి తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచి ఆంధ్రకేసరిగా పేరుగడించారనీ కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధికి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విశేష కృషిచేశారనీ వారి ఆశయసాధనకు ప్రతిఒక్కరం కృషిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మాలోల, అనంతపురం ఆర్ డి ఓ కేశవ నాయుడు, డీఎస్పీ శ్రీనివాస రావు, అశ్రఫ్ అలీ, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయ కుమార్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలపై దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**





**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 23,(రిపబ్లిక్ న్యూస్):**

ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో హౌసింగ్ శాఖ పరిధిలో హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమినిటీ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మీరు ఇల్లు నిర్మించిన స్టేజి వరకు మీకు బిల్లులు త్వరగా అందుతున్నాయా లేదా, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమినిటీ సెక్రటరీలు మీకు అందుబాటు లో ఉండి గృహ నిర్మాణం సమయంలో సహాయ సహకారాలు అందించుచున్నారా, ఇంటి బిల్లుల మంజూరులో అధికారులు మీకు ఏమైనా ఇబ్బంది పెట్టుచున్నారా అంటూ కాల్స్ ద్వారా ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతోందన్నారు. లబ్ధిదారులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , వార్డ్ అమినిటీ సెక్రటరీలకు సూచించారు. అధికారుల ప్రవర్తన సక్రమంగా ఉండాలని, హౌసింగ్ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని, కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ పిడి నుంచి డిఈ, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , వార్డ్ అమినిటీ సెక్రటరీలు ఐడి కార్డులు ధరించాలని, దీనిని అలవాటు చేసుకోవాలన్నారు. పిల్ల నిర్మాణాల్లో ఏమైనా సమస్యలు ఉంటే హౌసింగ్ పీడీ దృష్టికి తీసుకురావాలని, హౌసింగ్ పీడీ ఆ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శైలజ, డిఈ విజయభాస్కరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , వార్డ్ అమినిటీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



## సి.పి.యస్.రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలి






**రాయికల్ పట్టణం. ఆగస్టు 23.( రిపబ్లిక్ న్యూస్)** సి.పి.యస్.రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలం లోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల రిబ్బనులు ధరించి నిరసన తెలియజేశారు . మధ్యాహ్న భోజన విరామ సమయంలో సిపిఎస్ రద్దు కోరుతూ రాయికల్ తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు మహేశ్వర శర్మ,వేముల మధు,రాయికల్ మండల శాఖ అధ్యక్షులు కొండూరి రజనీకాంత్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సభ్యులు పి.రమేష్ ,ఆర్ జయదేవ్ వర్మ సతీష్ రాము,మోహన్, హరికృష్ణ సరిత స్నేహలత, సుధారాణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## అల్లీపూర్ లో ఆర్టీసీ బస్ డికొని దివ్యాంగుడూ మృతి






**రాయికల్ రురల్ ఆగష్టు 23 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామ హనుమాన్ టెంపుల్ వద్ద భారతాల రాజేందర్ ను జగిత్యాల నుండి కొత్తపేట బస్సు104 ఢీకొని ఆస్పత్రి కెల్లగా మార్గ మధ్యలో మృతి చెందాడు గ్రామంలో అల్లిపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం ముందర రోడ్డునుపాకుతూ దాటుతుండగా జగిత్యాల్ నుండి రాయికల్ ద్వారా కొత్తపేట పోయే బస్సు హనుమాన్ టెంపుల్ వద్ద రోడ్డుపై రాజేందర్ పాకుతూ వేడుతుండగా ఆ బస్సు డికొన్నా వెంటనే రాజేందర్ ను రాయికల్ జగిత్యాల షీవిల్ హాస్పిటల్కు తీసుకెళ్లాగా అక్కడ ఎమర్జెన్సీగా కట్టు కట్టి వరంగల్ ఎంజీఎం కు అస్పత్రి తీసుకెళ్ళమని చెప్పగా మార్గమధ్యమున గంగాధర వెళ్లే వరకు అతను చనిపోయాడు ఈ విషయమై భారత ఎల్లయ్య ఫిర్యాదు మేరకు రాయికల్ ఏఎస్ఐ దేవేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు ఇలా ఉండగా బస్సు రాయికల్ పోలీస్ స్టేషన్లో ఉంచారు

## బీజేపీ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ రైతులు యూరియా కొరత

### జగిత్యాల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ షకీర్



**రాయికల్ పట్టణం. ఆగస్టు23.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మండల్ కేంద్రంలో యూరియా కొరత ఏర్పడటానికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వమే అని జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ షకీర్ కొనియాడారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కావలసిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో, బీజేపీ ప్రభుత్వం కేవలం 5.32 లక్షల టన్నులు మాత్రమే కేటాయించింది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఏర్పడి, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇది పూర్తిగా బీజేపీ వైఫల్యం. తెలంగాణ అవసరాలు తెలిసినా పట్టించుకోని బీజేపీ రైతాంగాన్ని నిరాశపరిచింది. ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తూ, తెలంగాణకు న్యాయం చేయలేదు. రైతులను కష్టాల్లోకి నెట్టిన ఈ నిర్లక్ష్యం కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది. కాంగ్రెస్ ఎంపీల పోరాటం – రైతులకు ఉపశమనం కాంగ్రెస్ ఎంపీల నిరంతర పోరాటం, ప్రజా ఒత్తిడి ఫలితంగానే కేంద్రం వెనక్కి తగ్గి రాష్ట్రానికి అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించక తప్పలేదు. రైతులను నిర్లక్ష్యం చేసిన బీజేపీని తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించదు. రైతుల కోసం పోరాడిన కాంగ్రెస్ ఎంపీలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే "ఉల్లాస్" లక్ష్యం

### మండల విద్యాధికారి గంగుల నరేశం






**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 23 (రిపబ్లిక్ న్యూస్)** సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే "ఉల్లాస్" లక్ష్యమని కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో "ఉల్లాస్" (నవ భారత అక్షరాస్యత కార్యక్రమం) పై కోరుట్ల మండలంలోని 15 గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు, గ్రామైక్య సంఘం సహాయకులకు (వివోఏ) లకు శిక్షణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వి.రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం కేంద్ర,రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుందని, సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసాన్ని అందించడం, 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా నైపుణ్యాలను అందించడంపై దృష్టి పెడుతుందని అన్నారు. ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య అవగాహన వంటి కీలకమైన జీవిత నైపుణ్యాలను అందిస్తుందని, పాఠశాల విద్యను కోల్పోయిన లేదా నిరక్షరాస్యులైన పెద్దలను (15 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు గలవారు) 2027 సంవత్సరం నాటికి 100% అక్షరాస్యత లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. ఉల్లాస్ మొబైల్ యాప్ లో అభ్యాసకుల పురోగతిని అంచనా వేయడానికి (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్) వంటి మూల్యాంకనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కె.మహేష్, మండల విద్యాధికారి గంగుల నరేశం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్, రిసోర్స్ పర్సన్స్ అందే శివప్రసాద్, అంకం దామోదర్, అన్నం మహేష్, వి.ఓ.ఏలు, సి.ఆర్.పిలు పి.గంగాధర్, దేవేందర్, సత్యనారాయణ, జ్యోతి, మన్విత పాల్గొన్నారు.

## తెలుగు రైతుల పండుగలలో పోలాల అమావాస్య పశువులను పూజించడము ముఖ్యం

### - తెలుగు పండితులు చెరుకు మహేశ్వర్ శర్మ





**రాయికల్ పట్టణం. ఆగస్టు 23.( రిపబ్లిక్ న్యూస్)**ప్రతియేటా శ్రావణమాసంలో వచ్చే అమావాస్యను పోలాల అమావాస్య అంటారు. విశ్వావసు నామ సంవత్సరంలో ఆగస్టు 23వ తేదీ శనివారం పోలాల అమావాస్య ఉందని ఈ సందర్భంగా పశువులను పూజించడం పూజలు నిర్వహించడం ఆనవాయితీ గా వస్తుందని రాయికల్ పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు. ఈక్రమంలో ఈ అమావాస్య విశిష్టతను, వ్రతం కథను ఆయన వివరించారు.హిందూ సంప్రదాయంలో ఈ రోజు ప్రత్యేక స్థానం కలిగి ఉందని అన్నారు. గతకాలంలో ఆవులు ఎద్దులు , బర్రెలు దున్నలు వంటి పశువులువ్యవసాయ పనులలో రైతులకు ముమ్మరంగా సహాయం చేసేవి . దాంతో పోలాలన్ని నాట్లు పూర్తయి శ్రావణ బహుళ అమావాస్య వరకు ఎటూ చూసినా పచ్చని పచ్చదనం పరుచుకుని పశువులకు కాస్త తెరిపి దొరికేది . పశువులు తమకు చేసిన మేలువల్ల రైతాంగం పశువులను నీళ్ళతో కడిగి కొమ్ములకు రంగులు వేసి గౌరవించి పూజించడంఫు ఆనవాయితీ గా మారింది సంతానం పొందిన మహిళలు తమ పిల్లల బాగుకోసం ఈ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. పురాణాల ప్రకారం పోలాల అమావాస్య కథనం ను ఆయన వివరించారు.పూర్వం ఓ గ్రామంలో బ్రాహ్మణ దంపతులు నివసిస్తూ ఉండేవారు. వారికి ఏడుగురు కుమారులు. యుక్త వయస్సు రాగానే కుమారులందరికీ వివాహాలు చేశారు. అనంతరం వారికి సంతానం కూడా కలిగింది. ఏడుగురు కుమారులు ఆ గ్రామంలోనే వేర్వేరుగా కాపురాలు పెట్టుకున్నారు. అయితే.. తమ పిల్లలు బాగుండాలంటే శ్రావణ మాసంలో వచ్చే అమావాస్య రోజు పోలాంబ అమ్మవారిని పూజిస్తూ వ్రతం ఆచరిస్తే శుభం జరుగుతుందని పెద్దలు చెబుతారు.దీంతో ఏడుగురు అన్నదమ్ములు శ్రావణమాసం కోసం ఎదురుచూడసాగారు. ఇంతలో శ్రావణమాసం రానే వచ్చింది. ఈ మాస

## ఎస్ జిఎఫ్ గేమ్స్ నిర్వహణపై పీడీ, పిఈటిలతో సమావేశం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 23 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం ఆధ్వర్యంలో కోరుట్ల మండలంలో ఎస్ జిఎఫ్ గేమ్స్ నిర్వహణపై పీడీ, పిఈటిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ ఈ సమావేశంలో మండలంలో నిర్వహించే పోటీల గురించి తేదీలను నిర్ణయించడం జరిగిందని తెలిపారు. సెప్టెంబర్ 09,వ తేదీ రోజున అండర్ 14, అండర్ 17 బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను, 10,వ తేదీన అండర్ 14, అండర్ 17 బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను, 11,వ తేదీన బాలుర, బాలికలకు అథ్లెటిక్స్ అన్ని విభాగాల వారికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలను స్థానిక జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు మండల ఎస్ జిఎఫ్ కన్వీనర్ అశోక్ బాయ్స్ హైస్కూల్ పిడి,(9948765002), ఐలాపూర్ పిడి విజయ్ కుమార్ (9951518737) లను సంప్రదించాలని మండల విద్యాధికారి గంగుల నరేశం కోరారు.

## పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత







**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 23 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థుల భాగస్వామ్యంతో శనివారంప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రాంగణంలో , విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సందీప్ కుమార్ ,మాట్లాడుతూ చుట్టు పక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం మనందరి భాద్యత అన్నారు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. వి రాజ్ కుమార్ గారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

### ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



**ఆత్మకూరు ఆగస్టు 23 రిపబ్లిక్ న్యూస్** ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పరిధిలో లేనటువంటి ఖరీదైన చికిత్సలకు అవసరమైన వైద్యం ఖర్చుల కోసం అప్పులు చేసి కడు పేదరికంతో ఆర్థిక భారాన్ని మోస్తున్న పేద కుటుంబాలకు ఆసరాగా మారిన సీఎం సహాయ నిధి ద్వారా తన నియోజకవర్గంలోని పేదల బాధలు తెలిచిన శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి బాధిత కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేశారు. వేల్పనూరు లోని తన స్వగృహం నందు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.24 లక్షల 65 వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి స్వయంగా అందజేశారు.

## దిగువ కోర్ట్ లో వివిధ ఉద్యోగాల కొరకు పరీక్షలు...



**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్)** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20 నుండి 24 వరకు జరగబోయే దిగువ కోర్ట్ లలో వివిధ ఉద్యోగాల కొరకు పరీక్షలు జరుగుచున్నవి. నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జరుగుచున్న పరీక్షలను ఉమ్మడి జిల్లాల ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి మరియు నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి అమ్మన్న రాజా పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు యే విధమైన అసౌకర్యం మరియు ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బంది ని ఆదేశించారు.

## వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 23 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పురోహితులు బ్రహ్మశ్రీ చందనగిరి సుదర్శన చార్యుల ఆధ్వర్యంలో శనివారం ఆయుధ పూజ నిర్వహించారు. ముఖ్య అతిథిగా అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సృష్టి కర్త విశ్వకర్మ భగవానుడు, దైవస్వరూపులైన శ్రీ విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మార్గదర్శనంలో సమాజ కార్యాన్నే స్వకార్యంగా భావించి విశ్వకర్మీయులు లక్షల సంవత్సరాల నుండి ఈ విశ్వకర్మీయ కుటీర పరిశ్రమల నుండి వృత్తుల వరకు లాభాపేక్ష లేకుండా కొనసాగిస్తున్నారని తెలిపారు. కలప ఆధారిత రంగాలకు మూలంగా ఉన్న ఉలి, బాడిసెను సింబల్ గా తీసుకొని ఆయుధ పూజ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విశ్వనాథుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వనతడుపుల రమణ, కోశాధికారి ఎదలాపురం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు మద్దెనేపల్లి భూమయ్య, సహాయ కార్యదర్శి సంకోజు అశోక్, కార్యవర్గ సభ్యులు వనతడుపుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలి



**యాలాల ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్)** ఉపాధ్యాయ ఉద్యోగుల పాలిట శాపం గా మారిన సిపిఎస్ జీవో నెంబర్ 28 ని రద్దుచేసి ఆ స్థానంలో పాత పెన్షన్ వర్తింపచేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కోశాధికారి లక్ష్మీకాంత రావు డిమాండ్ చేశారు.శనివారం సిపిఎస్ ను రద్దు చేయాలని కోరుతూ యాలాల్ మండల తహసీల్దార్ వెంకట స్వామి కి తపస్ యాలాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తపస్ ప్రతినిధులు మాట్లాడుతూ..గత కాంగ్రెస్ ప్రభుత్వం 2004 ఆగస్టు 23న ఒక చీకటి జీవోను జీవో నెంబర్ 28 పేరుతో జారీ చేశారని, ఆ జీవో ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, ఆ జీవో ద్వారా ఉద్యోగుల పెన్షన్ను రద్దుచేసి సిపిఎస్ అనే కొత్త భూతాన్ని వారి నెత్తిపై రుద్దడం జరిగిందని తెలియజేశారు. 35 సంవత్సరాలు సేవలందించి విరమణ పొందిన ఉపాధ్యాయులకు జీవిత చరమాంకంలో ఎలాంటి పెన్షన్ అన్నది రాకపోవడం శోచనీయం అని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఎలక్షన్ కంటే ముందు మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేస్తామని పేర్కొన్నారని కావున ప్రభుత్వం వెంటనే సిపియస్ ను రద్దుచేసి ఆ స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు జె. చంద్రశేఖర్, జనార్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆకుల శ్రీశైలం, జడ్పిహెచ్ఎస్ యాలాల ప్రధానోపాధ్యాయులు సిద్రామేశ్వర్, సంఘ మండల నాయకులు ఎన్ చంద్రశేఖర్, శంకర్, శివకుమార్, ఎల్.నరేష్, దూస శ్రీనివాస్, ఉపాధ్యాయులు కొత్త శ్రీనివాస్, మంగళ డోకే, అర్చన, ప్రశాంతి, పండరి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# 150 సంవత్సరాల క్రితం కట్టిన చర్ల కొండాపూర్
# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం



**రాయికల్ రురల్ ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం చెర్ల కొండాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దాదాపు 150 సంవత్సరాల క్రితం నిర్మించబడింది ఈ దేవాలయానికి రాయికల్ మల్లాపూర్ మేడిపల్లి జగిత్యాల్ కోరుట్ల మెట్టుపల్లి మల్లాపూర్ ఇబ్రహీంపట్నం హైదరాబాదు బొంబాయి నుండి కూడా భక్తులు వస్తుంటారు ఈ దేవాలయంలో సత్యము ఉందని స్వయాన లక్ష్మి నరసింహ స్వామి దువ్వాక రాజ నరసయ్య కలలో నాకు తులసి కోటలో లక్ష్మి నర్సింస్వామి గుడి కట్టించాలని కనబడిమాయ మైనాడు

అక్కడనే గ్రామస్తులు మరియు దువ్వాక రాజనర్సయ్య చిన్నగా ఆలయాన్ని నిర్మించారు భక్తులు కూడా పరిసర ప్రాంతవాళ్లు ఇక్కడ మొక్కిన ప్రతివారికి ఏదో విధంగా నరసింహస్వామి అనుకున్న ప్రతి పని అవు అవుతుందని కోరికలు తీరుతున్నాయని భక్తుల నమ్మకం మొదలు దువ్వక రాజ నరసయ్య తర్వాత అతని కుమారుడు దేవుడి నర్సయ్య అతను చనిపోయిన తర్వాత దేవుడు నారాయణ వంశపరంగా వారు ఈ దేవాలయాన్ని పరిరక్షిస్తున్నారు వారే పూజారులు ఒక గుడి ఉన్న దానిని దేవుని నరసింహులు మూడు గుళ్ళుగా తయారుచేసి మండపం ఈశ్వరుడు వెంకటేశ్వరుడు గుల్లను భక్తూలా సాయంతో దేవాలయాలు నిర్మించారు ప్రభుత్వం ఎలాంటి సాయం చేయకుండా వీరే వంశపరంగా చేస్తూ వస్తుంది ఈ విషయమై దేవుని నారాయణను ప్రశ్నించాగా ఆలయానికి ప్రహరీ కూడా అవసరమని ఒక రాజకీయ నాయకులు పెట్టిస్తానని ఇంతవరకు పెట్టించలేదనిఅని వాపోయారు అలయానికి దసరా నవరాత్రి ఉత్సవాల సమయాన గ్రామంలో ఐదు రోజులు షావా తీంపపుతామని జాతరా రథోత్సవం కాముని పౌర్ణమి మూడు రోజులూ జాతర ఉంటుందని కృష్ణ జన్మాష్టమి నాడు అన్నదానం చేస్తామని దేవుని నారాయణ తెలిపారు

ఆలయానికి ప్రహరీ గోడ అవసరమని హైమేస్టైట్లు పెట్టించాలని గతంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అలాగే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డికి విన్నవించామని ఇంతవరకు ఏమి జరగలేదని ఆయన వాపోయారు ఇప్పటికైనా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల అధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజారెడ్డి అయినా నిదులు కేటాయించలని కోరారు



# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కోసం ప్రత్యేక పూజలు
## - నూకల రమేష్ చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పీసీసీ సభ్యులు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,**
**ఆగస్టు 23. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**
చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గత నెల రోజులుగా ఆరోగ్యం బాగోలేక ప్రజల మధ్యకు రాలేకపోయరు. ఈరోజు మళ్ళీ తిరిగి సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి వస్తున్న సందర్భంలో, వారు ఆయురారోగ్యాలతో, వేదజల్లుతూ బడుగు బలహీన వర్గాలకు వారు సేవా చేయాలని కోరుతూ, కాంగ్రెస్ నాయకులు శనివారం మందమర్రి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ







పీసీసీ సభ్యులు నూకల రమేష్ మాట్లాడుతూ... మా చెన్నూర్ ప్రజల తరుపున, ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు ఎల్లప్పుడూ, నిండు నూరేండ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు సేవ చెయలని కోరుకుంటూన్నాము. అని చెన్నూర్ నియోజకవర్గ పీసీసీ సభ్యులు నూకల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎండీ నాయీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెవెళ్లి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్ధన్, యువజన నాయకులు నడిగోట నరేందర్, కోప్పర్తి నవీన్, రంజిత్, అనిరుధ్, విజయ్, బంగారి అశోక్, అక్బర్, సంతోష్ బొద్దుల సురేష్, చందు, నరేష్, శ్రీనివాస్, జుగేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏ టీ సీ ద్వారా గ్రామీణ ప్రాంత యువతకు సువర్ణావకాశం

**బషీరాబాద్ ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్)**
తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా నిర్మించిన ఏ టీ సీ సెంటర్ ను సందర్శించిన బషీరాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో గతంలో ఇచ్చిన మాట ప్రకారం మన తాండూరు నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ తరగతుల అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనది. ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో శిక్షణ పొందిన విద్యార్థులకు 100% జాబ్ గ్యారంటీ అనే నినాదంతో మన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృషి చేయడం జరిగింది.కావున తాండూర్ పరిసర ప్రాంతాలలో గల నిరుద్యోగ యువత ఎస్.ఎస్.సి.మరియు ఇంటర్ పూర్తి చేసిన యువకులు ఈ




అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.రాష్ట్రంలో మొత్తం 65 ఏ.టి.సీ. లు మంజూరైతే అందులో తాండూర్ కు మొదటి విడతలోనే మంజూరు చేయించి నూతనంగా సొంత భవనాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.ఒకప్పటి ఐ.టి.ఐ.లు కావు, నైపుణ్యాన్ని, నాణ్యతను అందించే వేదికలు మన ఏ.టి.సీ.లు. ఏ.టి.సీ.లో శిక్షణ పొందితే ప్రపంచంలో ఏ మూలనైన ఉద్యోగం చేసే నైపుణ్యం అందించే విధంగా బోధన పద్ధతులు ఉంటాయని అన్నారు.

**అడ్మిషన్ల దరఖాస్తు చివరి తేదీ:-28-08-2025.**
**అందుబాటులో ఉన్న సీట్లు :- 172.**
పూర్తి వివరాలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రక్కన గల నూతన ఏ.టి.సీ. సెంటర్ లో ప్రిన్సిపల్ మరియు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల నాయకులు అజయ్ ప్రసాద్, కలాల్ నర్సింహులు, చందర్,రాములు నాయక్, రవిందర్ తో పాటు పలువురు బషీరాబాద్ నాయకులు పాల్గొన్నారు.

# డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ మరియు వాండరర్స్ బుల్లెట్స్ ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ మరియు వాండరర్స్ బుల్లెట్స్ ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు మరియు ఇతర వస్తువులను డొనేట్ చేసిన సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు రంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని మా నారాయణఖేడ్ నియోజకవర్గ పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఇట్టి కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినందుకు డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ మరియు వాండరర్స్ బుల్లెట్స్ ఆఫ్ హైదరాబాద్ సంస్థ యాజమాన్యానికి నియోజకవర్గ ప్రజల తరపున మరియు విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినా













నాటి నుండి నేటి వరకు విద్య పట్ల ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పాఠశాల ప్రారంభమైన మొదటి రోజు పుస్తకాలను విద్యార్థులకు అందజేశామని ఎమ్మెల్యే గారు గుర్తు చేశారు

ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ మరియు ఇలాంటి సంస్థలు విద్యార్థుల యొక్క మెరుగు భవిష్యత్తు కొరకు ఇలాంటి కార్యక్రమాలను అందిస్తున్నందుకు విద్యార్థులు కూడా వాటిని సద్వినియోగం చేసుకొని మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే గారు విద్యార్థులకు సూచించారు
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి గారు, నారాయణఖేడ్ డి ఎస్ పి,డిగ్నిటీ డ్రైవ్ ఫౌండేషన్ మరియు వాండరర్స్ బుల్లెట్స్ ఆఫ్ హైదరాబాద్ సంస్థ యాజమాన్యా బృందం, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, రమేష్ చౌహాన్, తాహిర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తదితర పట్టణ ముక్తి నాయకులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్** కామారెడ్డి జిల్లా బ్రాహ్మణపల్లి అంజనాద్రి క్షేత్రం నుండి మెదక్ జిల్లా కొప్పల్ సంగమేశ్వర ఆలయం వరకు శ్రావణ మాస ముగింపు సందర్భంగా కిషోర్ కుమార్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొని భక్తులతో పాటు కొద్దిసేపు పాదయాత్ర చేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దత్తు, మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, యాకూబ్, ఆనంద్ పటేల్, రామకృష్ణ, మాణిక్ రెడ్డి, భక్తులు తదితరులు ఉన్నారు.

# ఆర్యవైశ్య ప్రతినిధులకు సన్మానం
## ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందుండి రాణించాలి
## శ్రీ నగరేశ్వర దేవాలయ కమిటీ

**తాండూరు ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్)**
ఆర్యవైశ్యులు రాజకీయంగా, సమాజంలో చైతన్యవంతులుగా ఎదిగి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని శ్రీ నగరేశ్వర దేవాలయ చైర్మన్ దాదాపూర్ సతీష్ మరియు కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. శనివారం తాండూర్ పట్టణంలోని శ్రీ శ్రీనగరేశ్వర దేవాలయంలో దేవాలయ చైర్మన్ దాదాపూర్ సతీష్ ,కార్యవర్గ



సభ్యులు తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా రాజకీయంగా,సమాజ సేవ,వివిధ పదవులు పొందిన ఆర్యవైశ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు తాండూరు హిందూ ఉత్సవ కేంద్ర కమిటీ అధ్యక్షురాలుగా తాటికొండ స్వప్న, సాంస్కృతిక కార్యదర్శి దేవగిరి రమేష్, ఉపాధ్యక్షులు తర్లపల్లి భాను, తాండూర్ స్టోన్ మర్చంట్ కార్యదర్శి కుంచం మురళి, కోశాధికారి సంజీవ్, కార్యవర్గ సభ్యులుగా పూసల రమేష్, అలాగే శ్రీ సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులుగా ఉన్న కటకం వీరేందర్ ను శ్రీ నగరేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సభ్యులు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ దాదాపురం సతీష్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.... ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలని ఆర్యవైశ్య కీర్తిని ప్రజలలో చాటి చెప్పాలని అన్నారు. మరిన్ని ఉన్నత పదవులను ఆర్య వైశ్యులు అధిరోహించాలని అన్నారు. మరోవైపు సన్మానం తీసుకున్న వారు మాట్లాడుతూ .. ఆర్యవైశ్యులుగా గుర్తించి మాకు సన్మానం చేయడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఆర్యవైశ్యులుగా తమ ప్రతిభను అన్ని రంగాలలో చాటి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి వినోద్ కుమార్, కార్యవర్గం సభ్యులు కోట మురళి, చెన్నారం అనిల్ మరియు యువజన సంఘం నాయకులు,వాసవి మహిళా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో భక్తులకు అన్నదానం.
## అమ్మవారిని దర్శించుకున్న ఏఎంసీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్.





**తాండూరు, ఆగస్టు 23. (రిపబ్లిక్ న్యూస్). :** తాండూరు పట్టణంలోని ఆదర్శనగర్ శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో శ్రావణమాసం సమప్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం శ్రావణమాసం అమావాస్య పురస్కరించుకొని శ్రీ కట్ట మైసమ్మకు దేవాలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, భజన సమప్తి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూరు ఏఎంసీ మాజీ చైర్మన్ దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు విట్టల్ నాయక్ హాజరయ్యారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయం లో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ మహా మహిమగల దేవతాన్ని భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే దైవమని అన్నారు. ముస్లింలు రంజాన్ మాసాన్ని ఎంత పవిత్రంగా జరుపుకుంటారో అదేవిధంగా హిందూ బంధువులందరూ కూడా శ్రావణమాసం నెల రోజులపాటు నియమనిష్టాలు భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంట్లో జరుపుకుంటారని అన్నారు. అదేవిధంగా రాబోవు వినాయక చవితి ని కూడా హిందూ బంధువులందరూ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని అన్నారు. గత రెండున్నర సంవత్సరాలకు పైగా భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అల్లంపల్లి ప్రకాష్ కుటుంబ సభ్యులు, నరసింహులు కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులువేణుగోపాల్, నరేష్,నవీన్ కంఠం,సుధాకర్, అంజిలయ్య, పాపయ్య, ఆలయ అర్చకులు చంద్రకాంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో సర్వే నిర్వహించిన జాతీయ గణాంక శాఖ బృందం

**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర గణాంక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గణాంక కార్యాలయం కరీంనగర్ బృందం శనివారం కోరుట్ల పట్టణంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ గణాంక శాఖ కార్యాలయం హెడ్ ఆఫ్ ఆఫీస్ కార్యాలయ అధిపతి గోవర్ధన శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయేతర రంగంలోని చిన్న వ్యాపారాల ఆర్థిక పరిస్థితి, వాటి పనితీరును తెలుసుకోవడం, అసంఘటిత సేవా రంగం, అసంఘటిత భవన నిర్మాణాలపై అయ్యే ఖర్చులు




ఆదాయము, వ్యయాలపై సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ గణాంక శాఖ కార్యాలయం హెడ్ ఆఫ్ ఆఫీస్ కార్యాలయ అధిపతి గోవర్ధన శ్రీనివాసరావు, ఆకుబత్తిని శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, రవితేజ రెడ్డ, శ్రీకాంత్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, కోరుట్ల మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి,ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**నందిగామ పట్టణం ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాను సారం నందిగామ పురపాలక సంఘ కార్యాలయం ఎదురుగా మెప్మా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్లను కూటమి నేతలతో కలిసి ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# కల్యాణ లక్ష్మీ - షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



**జగిత్యాల జిల్లా మల్లాపూర్ ప్రతినిధి:ఆగష్టు 23 ( రిపబ్లిక్ న్యూస్)** మెట్‌పల్లి లోని విధిత్ రెడ్డి గార్డెన్స్ లో 1,30,15,080/- ఒక కోటి ముప్పై లక్షల పదిహేను వేల ఎనభై రూపాయల విలువగల 130 కల్యాణ లక్ష్మీ మరియు షాధి ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే గారు అందించారు.. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు... కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ప్రగతి కుంటుపడిందన్నారు..కరోనా కష్ట కాలంలోనూ పింఛన్లు అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుందన్నారు.. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించి, కల్లబొల్లి మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు... ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్క హామీని సీఎం నెరవేర్చలేదన్నారు.ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం పోయిందన్నారు.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను ఆదరించాలని కోరారు...

## అలరించిన పిఆర్బియం కళాశాల స్వాగతోత్సవ వేడుకలు









**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 23 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని పిబి గార్డెన్స్ లో శనివారం నిర్వహించిన పిఆర్బియం జూనియర్ కళాశాల స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిఆర్బియం కళాశాల సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులకు స్వాగతోత్సవ వేడుకలు తరంగ్ 2025 అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని కోరారు. విద్యార్థిని, విద్యార్థులు మత్తు పదార్థాలకు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ప్రతి రోజు కళాశాలకు హాజరై ఉన్నతమైన ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ప్రెసిడెంట్, కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎంఎ భారీ, ట్రస్మా సెక్రెటరీ, కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్, ట్రస్మా ట్రెజరరీ, ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ దీపక్, లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ తుమ్మనపెల్లి సత్యనారాయణ, అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీసీ నాయకుడు దోమకొండ రమేష్.





**మెట్ పల్లి ప్రతినిధి : ఆగస్టు 23, రిపబ్లిక్ న్యూస్.** జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ జన్మదిన సందర్భంగా బీసీ సెల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... చిన్నపిల్లల వైద్యులుగామెట్ పల్లి పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల జిల్లాల వరకు తన వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగసాగర్ మెట్ పల్లి వాస్తవ్యులు కావడం గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు దోమకొండ రమేష్,ముగ్ధం ప్రశాంత్ గౌడ్,కోరే రాజు,జిదుల సంతోష్,మజ్జు,కోయల్కర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# సిగ్మా ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో లక్ష్మణ్ మృతి

### ఆస్పత్రి ముందు మృతుని బంధువులు ఆందోళన






**రాయికల్ పట్టణం. ఆగస్టు 23.( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణముకు చెందిన బైరి లక్ష్మణ్(55) సంవత్సరాలు( ముదిరాజ్ కులం కు చెందిన వ్యక్తి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు వైపు గల సిగ్మా హాస్పిటల్ ప్రవేట్ ఆసుపత్రిలో శనివారం రోజున మృతి చెందాడు, మృతుడు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఈ నెల 18న ఆసుపత్రిలో చేరాడు, ఆరోగ్యశ్రీ ద్వారా గుండెకు సంబంధించిన శాస్త్ర చికిత్స కోసం అప్లై చేసుకున్నాడు, ఈనెల 21న ఆరోగ్యశ్రీ అప్రూవ్ అయింది, వైద్యుల నిర్లక్ష్యంతోనే లక్ష్మణ్ మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు, ఇతడు నిరుపేద కుటుంబం కు చెందిన వ్యక్తి రాయికల్ మండలంలో చుట్టుపక్కల గ్రామాల్లో శుభకార్యాలకు పెండ్లిలకు భార్య భర్తలు ఇద్దరు వంటలు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు లక్ష్మణ్ మృతి చెందటంతో భార్య కొడుకు కూతురు కన్నీరు మున్నేరుగా ఏడుస్తూ మమ్ముల్ని దిక్కులేని వాళ్లను చేసి వెళ్ళావా నాన్న అంటూ ఏడుస్తున్న కూతురు కొడుకు రాయికల్ పట్టణంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని కోరుచున్నారు

# త్రిశక్తి మాత ఆలయంలో అమ్మవారికి 108 నైవేద్యాల సమర్పణ



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 23 (రిపబ్లిక్ న్యూస్)** శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో అమ్మవారికి 108 నైవేద్యాలు సమర్పించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్ లు మాట్లాడుతూ చివరి శ్రావణమాస శుక్రవారం రోజు మహిళలకు అతి పవిత్రమైన రోజు కాబట్టి మహిళలందరూ 108 నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి, వారి కోరికలను తీర్చమని వేడుకున్నారు. శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించారని వారు తెలిపారు. ప్రతి శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నోములను నోచుకోవడం ఆనవాయితీగా వస్తుందని వారు అన్నారు. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ అని, తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమేనని తెలిపారు. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారని, ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని వారు అన్నారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదేనని, ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకమని, ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారని అన్నారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని, కటుకం గణేష్, వడ్లకొండ శ్రీనివాస్ వివరించారు. అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసమని, ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని కటుకం గణేష్, వడ్లకొండ శ్రీనివాస్ లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా త్రిశక్తి మాత సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, కరెంటు విజయ్, ముల్క గంగాధర్, కార్తీక్, అర్చకులు శివ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ మండల స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం..



**రాయికల్ పట్టణం. ఆగస్టు 23.( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండల స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం.. అధ్యక్షులుగా మూగల సంజీవచారి......ప్రధానకార్యదర్శిగా. తొగిటి గోపి......కోశాధికారిగా పోలాస సింహాచారి గార్లు ఎన్నికైనారు...వారికి మరియు వారి కార్యవర్గానికి శుభాకాంక్షలు..... వారి ఎన్నికలను జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మూగల మారుతి మరియు జోనల్ ఉపాధ్యక్షులు తోగిటి లక్ష్మీనారాయణ...... కొమురెల్లి రాజేందర్...జిల్లా ఉపాధ్యక్షులు తోగిటి ప్రసాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు అందజేత



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 23 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల మండల జోగన్ పల్లి గ్రామంలో శనివారం రోజున కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో జోగన్ పల్లి గ్రామ పాల ఉత్పత్తి దారులకు నగదు ఉత్సాహం అందజేశారు. ఈ పథకంలో భాగంగా పాల ఉత్పత్తిదారుల పిల్లలు తొమ్మిదో తరగతి, పదో తరగతి చదువుతున్న విద్యార్థులు చింతకుంట సిహె అరుణ్ కుమార్, గుగ్గిల స్నేహిత లకు ఒక్కొక్కరికి 800/- రూపాయల చొప్పున నగదు అందజేశారు. ఈ అవకాశాన్ని పాల ఉత్పత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని సిద్దె నాగరాజు తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ పైనుండి పడి యువకుడి మృతి






**మెట్ పల్లి,ఆగస్టు23, రిపబ్లిక్ న్యూస్**
ఇసుక ట్రాక్టర్ పైనుండి యువకుడు మృతి చెందిన ఘటన మెట్ పల్లి మండలం వెల్లుల్ల శివారులో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే మెట్ పల్లి మండలం ఆత్మకూరు గ్రామం నుండి బండ లింగపూర్ గ్రామానికి అక్రమ ఇసుక తరలిస్తుండగా దానిపై ప్రయాణిస్తున్న నక్ర శేఖర్(27) ప్రమాదవశత్తు ట్రాక్టర్ పై నుండి కింద పడటంతో ట్రాక్టర్ వెనుక టైర్ అతని పై నుండి వెళ్లి అక్కడి అక్కడే మృతి చెందాడు.మృత దేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వినాయక నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రవీందర్





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 23 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలో జరగబోయే వినాయక నిమజ్జనం ఏర్పాట్ల కోసం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ శుక్రవారం బతుకమ్మవాగును పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పట్టణంలోని బతుకమ్మ వాగు, రామాలయం వాగు, ఎకిన్ పూర్ వాగుల వద్ద విద్యుత్ దీపాలు, బారి గేట్లు, రోడ్డు మరమత్తు, తాగునీటి వసతి, ఇతర నిమజ్జన ఏర్పాట్లను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, డి.ఈ సురేష్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్.





**మెట్ పల్లి:- ఆగస్టు 23 రిపబ్లిక్ న్యూస్.** ఈరోజు మెట్ పల్లి పట్టణం లో విదిత్ రెడ్డి గార్డెన్స్ లో 1,30,15,080/- గల విలువగల 130 లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ....కూన గోవర్ధన్ మాట్లాడుతూ మేన మామ లాగా తెలంగాణ అడి బిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాదీ,ముబారక్ చెక్కులను ఇచ్చినందుకు కూన గోవర్ధన్ ముఖ్య మంత్రి కృతజ్ఞతలు తెలిపారు, దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా రెండు సంవత్సరాలో ఇంతగా అభివృద్ధి చేయలేదు ఆ ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుంది అని కూన గోవర్ధన్ గారు అన్నారు..లబ్దిదారులు కూడా సీఎం కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూతున్నారు...ఈ కార్యక్రమంలో %వీ=ా% నీతా గారు అధికారులు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ తదితరులు పాల్గొన్నారు

## ఖదీం హాసిమి మస్జిద్ కి చెందిన భూముల రక్షణ కొరకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ని కలిసిన నారాయణాఖేడ్ మున్సిపాల్ పట్టణ ముస్లిం సోదరులు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 24రిపబ్లిక్ న్యూస్**నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఖదీం హాసిమి మస్జిద్ ను డాక్టర్ అబ్దుల్ మజీద్ ముత్తవలి గారి తాత ముత్తాతల నుండి ఖదీం హాసిమి మస్జిద్ ముత్తవలి గా ఉండేవారు కానీ అట్టి మస్జిద్ భూములను సదర్ ఖాజీ అనే వ్యక్తి ఖదీం హాసిమి మస్జిద్ యొక్క భూములు తనవని ముత్తవలి నేనే అని తన సొంత వ్యాపారాలకు వాడుకోవాలనీ ఉద్దేశంలో భాగంగా వక్ఫ్ బోర్డులో ఈ భూములను అప్పజెప్పాలని అప్లికేషన్ ఇవ్వడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న పట్టణ మున్సిపాలిటీ ముస్లిం పెద్దలు మస్జిద్ సబ్ ముత్తవలి మొహిద్ ఖాన్ ఆధ్వర్యంలో నేడు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కి ముస్లిం పెద్దలు మరియు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే కి ఖదీం హాసిమి మస్జిద్ భూములను కాపాడడానికి ఎమ్మెల్యే కి మెమరాండం ఇచ్చి మస్జిద్ భూములను కాపాడాలని ముస్లిం సోదరులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ మజీద్ మూత్తవలి, మొహిద్ ఖాన్, ముంతాజ్ సెట్,తౌసిఫ్, జాకిరియ ఖురేషి,సికిందర్ అలి, మీర్ అమ్జద్ అలీ,మీర్ సాజిద్ అలీ, ఫయాజ్,%ఝ% ఖదీర్, ఖతీబ్, అజీమ్ సబ్, మరియు పెద్దలు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి.



**మెట్టుపల్లి ఆగస్టు 23 రిపబ్లిక్ న్యూస్**
వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మెట్పల్లి పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి అక్కడక్కడ ఉన్న గుంతలను మట్టి మట్టితో ఫుడ్ చాలని అలాగే రోడ్ల ఇరువైపుల పెరిగిన చెట్ల కొమ్మలను కట్ చేయాలని స్థానిక బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మున్సిపల్ కమిషనర్ను కోరడం జరిగింది అలాగే వార్డులలో వినాయక మండపాల వద్ద పరిసరాలు శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ మరియు స్ప్రే చేయించి శుభ్రంగా ఉంచాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓజ్జల శ్రీనివాస్ గజం రవి శివ చరణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ కర్నూల్ సభ్యత్వం తీసుకోండి....




**కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్):** ప్రెస్ క్లబ్ కర్నూల్ లో సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగిందని కర్నూల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. శనివారం ఆయన ప్రెస్ క్లబ్ కార్యాలయం వద్ద మాట్లాడుతూ చాలామంది పాత్రికేయ మిత్రులు సభ్యత్వం నమోదు కార్యక్రమం ఎప్పుడు అని అడుగుతున్నారని వారి కోరిక మేరకు నమోదు కార్యక్రమం సోమవారం నుండి జరుగుతుందని ఆయన తెలిపారు. ఉదయం 11:35 నుండి1.35 మధ్యాహ్నం వరకు జరుగుతుందని ఆయన తెలిపారు . 500 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని ఆయన తెలిపారు .ఈ అవకాశాన్ని పాత్రికేయ మిత్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు . మొదటగా అక్రిడేషన్ కలిగి ఉన్న పాత్రికేయ మిత్రులకు సభ్యత్వం ఉంటుందని ఆయన తెలిపారు . కర్నూలు జిల్లాలో పాత్రికేయమిత్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్ని మీడియా ప్రతినిధులు మండల స్థాయిలో ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు . త్వరలో పాత్రికేయులు వివిధ ప్రాంతాల నుండి కర్నూలు కేంద్రానికి వచ్చినప్పుడు బస చేసుకొనేందుకు వసతి గృహాన్ని కూడా త్వరలో ఏర్పాటు అవుతుందని అన్ని హంగులను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు . సభ్యత్వం కావాల్సిన వారు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయులు సత్యం ను ఇన్చార్జిగా నియమించడం జరిగిందన్నారు 500 రూపాయలు రుసుముతో పాటు అక్రిడేషన్ నకలు మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఇవ్వవలసి ఉంటుందని అని తెలిపారు.

# దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు

### అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా

### జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రకాశం పంతుల జయంతి... నివాళి





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 23):** దేశ ప్రజల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా పేర్కొన్నారు. దివంగత ఆంధ్రరాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధులైన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకుని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు కలిసి శనివారం జిల్లా పోలీసుకార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడారు. ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో సవాళ్లను అధిగమించి ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడని కొనియాడారు.ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకరన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారన్నారు.. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో ఆంధ్రకేసరిగా చిరస్థాయిగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , ఆర్ ఐ లు జావేద్, నారాయణ, సోమశేఖర్ నాయక్, ఆర్ ఎస్సైలు , తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుదాం

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

**ప్రైవేటు సంస్థలకు ఎస్టీపీల నిర్వహణ**

**ఖేలో ఇండియా పనులకు ప్రతిపాదనలు పంపండి**

**గ్రీన్ సిటీ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయండి**

**ఎస్ఎస్ ట్యాంకు వద్ద 135 ఎకరాల భూమికి సర్వే**





**కర్నూలు ప్రతినిధి ఆగస్టు 23(రిపబ్లిక్ న్యూస్)**
నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బలమైన పునాదులు వేసేలా అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జమ్మిచెట్టు, సంకల్‌బాగ్, ఓల్డ్ పంప్‌హౌజ్‌ల వద్ద ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యలు చేపట్టాలని సూచించారు. మరో ఎస్టీపీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన 5 మైదానాల్లో క్రీడా సౌకర్యాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీలో భాగంగా 5 పార్కులను అభివృద్ధి చేయడం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, ఓఆర్ఆర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. అక్కడ నగరపాలక సంస్థకు చెందిన 135 ఎకరాల భూమిని సర్వే చేసి, రక్షణ వలయం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. మాధవి నగర్ సమీపంలో తాగునీటి నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి, మామిదాలపాడులో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.కార్యక్రమంలో ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, నరేష్, గంగాధర్, క్రిష్ణలత, ఏఈలు ప్రవీణ్ కుమార్, వైష్ణవి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్ మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ పండుగ ఉత్సవాలను జరుపుకోవాలి...

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 23)**
మండపాలు ఏర్పాటు చేసుకునేవాళ్ళు తప్పనిసరిగా ఆన్ లైన్ లో https://ganeshutsav.net దరఖాస్తు చేసుకోవాలి, స్థానిక పోలీసుల నుండి అనుమతులు తీసుకోవాలి. రానున్న వినాయక చవితి వేడుకల సందర్భంగా పాటించాల్సిన పోలీసు వారి నియమ నిబంధనలు మరియు ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు గురించి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శనివారం తెలిపారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు విగ్రహా మండపాల ఏర్పాటు, ఊరేగింపుల నిర్వహణ కొరకు తప్పనిసరిగా అనుమతుల కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం అనుసరించాలన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు ఒక కమిటీగా ఏర్పడి, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం ద్వారా https://ganeshutsav.net క్లిక్ చేసి పోలీసుల నుండి అనుమతులు పొందాలన్నారు.
ఈ విధానంతో గణేష్ ఉత్సవాల నిర్వహణ, మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనంకు అనుమతులు సులభంగా పొందవచ్చన్నారు. విగ్రహాల వద్ద విధిగా ఒకరిని కాపాలగా ఉంచడంతో పాటు తాత్కాలిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.
మండపాల వద్ద డీజే లు, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టం లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదన్నారు.
వినాయక మండపాల ఏర్పాటు కొరకు ఎవరికి ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదన్నారు.



**దరఖాస్తు విధానం చేయు విధానం:**
https://ganeshutsav.net వెబ్సైటులోకి వెళ్లి కొత్త అప్లికేషన్ క్లిక్ చేయాలి.
మొబైల్ నంబర్ ఎంటర్ చేసి ఓటిపి ద్వారా వెరిఫికేషన్ పూర్తయ్యాక దరఖాస్తు విండో ఓపెన్ అవుతుంది.

**దరఖాస్తు ఫారంలో నమోదు చేయాల్సిన వివరాలు :-**
దరఖాస్తుదారుని పేరు, మొబైల్ నంబర్, ఈమెయిల్ అడ్రస్, చిరునామా. అసోసియేషన్/కమిటీ పేరు.
గణేష్ మండపం స్థలం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు.
ఏ సబ్ డివిజన్, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో వస్తుందో.
ఉత్సవ కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు.
గణేష్ నిమజ్జనం తేది, సమయం, వాహన వివరాలు.
దరఖాస్తు సమర్పణ అనంతరం సంబంధిత పోలీసులు ప్రాంగణాన్ని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారన్నారు.

**ఎన్ ఓ సి %ఒ% క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేయు విధానం:**
కమిటీ సభ్యులు https://ganeshutsav.net/applicationStatus లోకి వెళ్లి మొబైల్ నంబర్ ఎంటర్ చేస్తే, నో అబ్జెక్షన్ పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు.
డౌన్లోడ్ చేసిన ఎన్ఓసి %ఒ% క్యూఆర్ కోడ్ ను ప్రింట్ తీసి, ల్యామినేషన్ చేసి మండపంలో ఉంచాలి. తనిఖీలకు వచ్చే పోలీసు అధికారులు వీటిని పరిశీలిస్తారన్నారు.
వినాయక విగ్రహాల ఏర్పాటు, నిమజ్జన ఊరేగింపులు నిర్వహించే ప్రజలు తప్పనిసరిగా పోలీసు వారి సూచనలు పాటించాలన్నారు.నిమజ్జన ఊరేగింపులలో అల్లర్లు ఘర్షణలకు పాల్పడకుండా చూడాల్సింది ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యతన్నారు.
వర్షం వచ్చినప్పుడు విగ్రహా మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
నిమజ్జన ఊరేగింపులో ఎటువంటి అపశ్రుతులు జరగకుండా చిన్న పిల్లలను, మహిళలను , వృద్ధులను దూరంగా ఉంచాలి.
కుల, మత, రాజకీయ ఘర్షణలకు తావు లేకుండా, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించిన ఎడల వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.
గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా సంతోషంగా జరుపుకోవాలని, ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ .. ఎస్టీ చట్టం పై అవగాహన సదస్సు





**కర్నూలు, ప్రతినిధి ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి .లీలా వెంకట శేషాద్రి గారి సూచనల మేరకు బి. క్యాంపు నందు గల ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకుడు డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ గారి అధ్యక్షతన పి.సి.ఆర్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ లపై అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ సులోచన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ఎస్సీ ,ఎస్టీల హక్కులను కాపాడడంలో ప్రభుత్వ యంత్రాంగం, పోలీసు శాఖ ,ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు .లీగల్ సర్వీసెస్ యూనిట్ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ మాట్లాడుతూ కళాశాలలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కులం పేరుతో దూషించడం అలాంటివి చేయరాదని సూచించారు. అనంతరం గవర్నమెంట్ విశ్రాంత ఉద్యోగుల సంఘము జిల్లా ప్రెసిడెంట్ మురళి శంకరప్ప ఎస్సి /ఎస్టీ యాక్ట్ ఉపయోగించు కొని తమను ఎలా కాపాడు కోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రామకృష్ణ,విజయశేఖర్, సోమేశ్, జబీన్ అక్తర్, ఉల్లోజిరావు, చిన్న మల్లేశ్వరుడు, శ్రీధర్ తదితరులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పైన అవగాహన కల్పించారు.

# ఎస్సీ వర్గీకరణ దేశ వ్యాప్త దళితుల ఐక్యత రాజకీయ కుట్ర!!

**డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 23)**
మిత్రులారా ఎస్సీ వర్గీకరణ ముసుగులో దేశవ్యాప్తంగా దళితుల ఐక్యత పై మోడీ, బిజెపి కుట్ర చేస్తా ఉన్నారు, ఇందులో ప్రధాన భాగస్వామి చంద్రబాబు నాయుడు అన్న విషయాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తా ఉన్నాను, ఎస్సీ వర్గీకరణకు మొదట పంజాబ్లో1975 లో కాంగ్రెస్ బీజం వేస్తే, దాన్ని ఈరోజు మోడీ దేశం మొత్తం చేశాడన్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను, ఎస్సీ రిజర్వేషన్ పేరుతో, మనకి పడేసేది ఎంగిలి వెతుకులే ఎస్సీ రిజర్వేషన్ వల్ల సుమారుగా లబ్ది పొందేది నలుగురు మాత్రమే వందలో నలుగురికి ఇచ్చే ఈ రిజర్వేషన్ ని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ లిస్టులో ఉన్న 59 ఎస్సీ




కులాలకు ఎలా సమంగా పంచుతారట? అలాగే మోడీ సార్ దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా సమంగా పంచుతారుట ఇదే ఎస్సీ వర్గీకరణ , ఈ వర్గీకరణ ఈ దేశంలో ఉన్న సంపద విషయంలో అక్కర్లేదా, అలాగే భూములు, మోడీ,చంద్రబాబు క్యాబినెట్లో మంత్రి పదవులు, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిలు నియామకాల్లో, అలాగే ఇండస్ట్రీస్లో వర్గీకరణ అక్కర్లేదా? కేవలం ఎస్సీలకు పడేసే ఎంగిలిమితికిల్లో నేనా వర్గీకరణ? దళితుల మేనమామ, ముఖ్యంగా మాలల మేనమామ, ఎస్సీ వర్గీకరణ ముసుగులో, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని తొక్కేస్తా ఉంటే కనీసం నోరు మెదపకపోవడం, తన స్టాండ్ తెలియజేయకపోవడం చాలా బాధాకరం, ఇకనైనా మాలలంతా, మన ఉనికి చాటేందుకు, రోడ్లపై కొచ్చి, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలి, లేకపోతే మాల సామాజిక వర్గం తెలుగు రాష్ట్రాల్లో పూర్తిగా కనుమరుగైపోయే ప్రమాదం ఉంది అని డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ విలేకరుల సమావేశంలో అన్నారు ఈ కార్యక్రమంలో మాల బాలముని, మునమ్మ, ధనుష్, గోవర్ధన్, అంజలి తదితరులు పాల్గొన్నారు

# స్త్రీ శక్తి పథకంపై వైసీపీ తప్పుడు ప్రచారం ఫ్లాప్..

### హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 23)**
స్త్రీశక్తి పథకంపై వైసీపీ పూర్తిగా తప్పుడు ప్రచారాలు చేస్తోందని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. రాష్ట్ర మంత్రి టి.జి భరత్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయ్యిందన్నారు. ఇప్పటి వరకు దాదాపు కోటి మందికి పైగా మహిళలు ఈ పథకం వల్ల లాభం పొందినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వానికి వస్తున్న మంచిపేరును చూసి ఓర్వకలేక వైసీపీ నేతలు సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. అయినప్పటికీ వీటిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ఇలాంటి వైఖరి వలనే గడిచిన ఎన్నికల్లో వారికి 11 సీట్లు ప్రజలు ఇచ్చారన్నారు. తమ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతోందన్నారు. ఇప్పటికే 80 శాతం వాగ్దానాలు పూర్తి చేశామని, త్వరలో మరిన్ని అమలుచేస్తామన్నారు. ఇక కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు భారీగా పెట్టుబడులు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు మంత్రి టి.జి భరత్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శాంతమ్మ, షేక్ ఫర్జానా, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# పేద రోగుల మేలుకోరే ముఖ్యమంత్రి చంద్రబాబు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన బైరెడ్డి రాజశేఖరరెడ్డి.



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 23)**
పేద రోగుల మేలుకోరే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులను పరిగణమూలోకి తీసుకొని వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేస్తూ పేద రోగులకు భరోసా కల్పిస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. నందికొట్కూరు నియోజకవర్గంపాత ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డికి రూ.156652 లక్షలు, నెహ్రూనగర్ కు చెందిన యం. చిన్న లక్ష్మీదేవికి రూ. 75000, వేలు, నందికొట్కూరుకు చెందిన మొల్ల మైమున్నిసాకు రూ. 70000, వేలు, ఆళ్లగడ్డ నియోజకవర్గం కోటకందుకూరుకు చెందిన ఎన్. మహ్మద్ గౌస్ కు రూ. 67,461, వేలు, అదే అసెంబ్లీ ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామానికి చెందిన గాండ్ల నాగ శేషయ్యకు రూ. 1,62,736 లక్షలు, నంద్యాలకు చెందిన జి. విజయగౌరి భాయ్ కు రూ. 60400,వేలు, శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలం అబ్దుల్లాపురంకు చెందిన ఈ. సాయి క్రిష్టమ్మ కు రూ. 58000, లు, పాణ్యం నియోజక వర్గం గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన తెలుగు పెద్ద ఎల్ల నాగరాజుకు రూ.50900 ల చెక్కులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. సీఎం సహాయ నిధిని మాకు వచ్చేలా కృషి చేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## మాజీ పార్లమెంట్ సభ్యులు, సీపీఐ అగ్రనేత

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికే తీరని లోటు

**నెట్టెం రఘురామ్ మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ,అధ్యక్షులు, ఎన్‌టిఆర్ జిల్లా తెలుగు దేశం పార్టీ.**

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**
మాజీ పార్లమెంట్ సభ్యులు, సీపీఐ అగ్రనేత కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి హృదయ విదారకం. ఆయన లోటు భారత కమ్యూనిస్టు ఉద్యమానికే కాకుండా, తెలంగాణ రాష్ట్ర రాజకీయా లకు, ప్రజాస్వామ్య బలపరిచే పోరాటాలకు తీర్చలేని లోటు.



విద్యార్థి నాయకత్వం నుంచి జాతీయ స్థాయి వరకూ విద్యార్థి ఉద్యమాలతో ప్రజా సేవ ప్రారంభించిన సుధాకర్ రెడ్డి జీవితాంతం విలువలకు రాజీపడని నాయకుడిగా నిలిచారు. సామాజిక న్యాయం, కార్మిక హక్కులు, ప్రజాస్వామ్య బలపరిచే దిశగా ఆయన చేసిన కృషి విశేషం. 1994లో కర్నూలు జిల్లా డోన్‌లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డిపై పోటీ చేశారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించి, అదే ఏడాది సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2004లో ఎంపీగా గెలిచి, పార్లమెంటులో అనేక కమిటీలకు ఛైర్మన్‌గా సేవలందించారు. 2012లో పార్టీ 21వ మహాసభలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై, 2019 వరకు ఆ పదవిలో మూడు పర్యాయాలు సేవలందించారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఆ స్థాయికి చేరిన అరుదైన నాయకుడు సుధాకర్ రెడ్డి.
తెలంగాణ ఉద్యమంలో దార్శనికత విశాలాంధ్ర ఉద్యమం నుంచి మలిదశ తెలంగాణ పోరాటం వరకు ఆయన వ్యవహారదక్షత, దూరదృష్టి కీలక పాత్ర పోషించాయి. ప్రత్యేక తెలంగాణ అవసరాన్ని గుర్తించి, పార్టీ విధానంలో మార్పు తీసుకురావ డంలో ఆయన వ్యూహాత్మక నిర్ణయమే ప్రధాన కారణమని పార్టీ నాయకులు గుర్తిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సాధనలో ఆయన చూపిన సహనం, మేధస్సు చిరస్మరణీయమైనవి.
యువజన హక్కుల కోసం పోరాటం స్వాతంత్ర్యం తరువాత దేశంలో 21 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే ఓటు హక్కు ఉండేది. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించాలనే డిమాండ్‌ను సుధాకర్ రెడ్డి, కేరళకు చెందిన చంద్రప్పన్‌తో కలిసి శక్తివంత మైన ఉద్యమంగా మార్చారు. వారి నిరంతర కృషి ఫలితంగానే దేశంలో ఓటు వయసు 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించబడింది. ఇది భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మైలురాయి. చిరస్మరణీయ సేవలు దేశ ప్రజాస్వామ్యాన్ని బలపరిచే దిశగా, కార్మికుల%-% రైతుల%-%సామాన్య ప్రజల సంక్షేమం కోసం చేసిన ఆయన పోరాటం, చూపిన దార్శనికత ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయి. సుధాకర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతితెలియజేస్తున్నాను.

# కె.వి.ఆర్. కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళాలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య









**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని కె.వి.ఆర్. కళాశాలలో శనివారం నాడు నిర్వహించిన మెగా జాబ్ మేళా యువతి యువకులకు ఉపాధి అవకాశాలను అందిం చేందుకు ఒక ముఖ్యమైన వేదిక గా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొని, యువతకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్యమాట్లాడుతూ, "ఉపాధి ఎంత చిన్నదైనా, అది ఒక మొదటి అడుగు. ఈ అవకాశాలను యువతి యువకులు సద్వినియోగం చేసుకొని, అంచలంచలుగా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి," అని పేర్కొన్నారు. తాను కూడా తన వృత్తి జీవితాన్ని 5,000 రూపాయల టీచర్ ఉద్యోగంతో ప్రారంభించి, కృషి, అంకితభావం తో అనేక సవాళ్లను అధిగమించి ఈ స్థాయికి చేరుకున్నానని ఆమె తన అనుభవాన్ని యువతతో పంచుకున్నారు. "ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం శ్రమించాలి. చిన్న ప్రారంభం నుంచే గొప్ప విజయాలు సాధ్యమవుతాయి," అని ఆమె యువతకు స్ఫూర్తిని ఇచ్చారు. అంతేకాకుండా, ఈ జాబ్ మేళాలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ తన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని)కి స్కిల్ డెవలప్మెంట్ బృందానికి తంగిరాల సౌమ్య తన కృతజ్ఞతలను తెలియ జేశారు. ఈ కార్యక్రమం యువత కు ఉపాధి అవకాశాలను అందించడమే కాకుండా, వారిలో స్వయం విశ్వాసాన్ని, లక్ష్య సాధన దిశగా ప్రేరణను కలిగించింది. ఈ జాబ్ మేళా ద్వారా అనేక మంది యువతి యువకులు వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం పొందారు. ఈ కార్యక్రమం యువతకు కొత్త ఆశలను, ఉత్సాహాన్ని అందించిన సందర్భంగా నిలిచింది. కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, వివిధ హోదాల చైర్మన్లు, కూటమి నేతలు, యువతి యువకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్ఫూర్తిదాయక పాత్ర.

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని 12వ వార్డులో శనివారం నాడు జరిగిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం స్థానిక ప్రజలలో స్ఫూర్తిని నింపింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా పాల్గొని, స్వచ్ఛతా ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, 12వ వార్డులోని రహదారుల పక్కన కాలువలు తీసి, అక్కడ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. సౌమ్య స్థానిక ప్రజలతో కలిసి, కాలువ ల్లోని చెత్తను శుభ్రం చేసి, రహదారులను స్వచ్ఛంగా మార్చేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పరిపాలన సిబ్బంది, స్వచ్ఛ ఆంధ్ర సమితి సభ్యులు స్థానిక యువత కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.



తంగిరాల సౌమ్యమాట్లాడుతూ, "స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు, ఇది ప్రతి ఒక్కరి బాధ్యత. మన పట్టణాన్ని, రాష్ట్రాన్ని స్వచ్ఛంగా, అందంగా ఉంచుకోవడం కోసం అందరం కలిసి కృషి చేయాలి. నందిగామ నియోజకవర్గాన్ని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముందుండేలా చేయడమే నా లక్ష్యం," అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాలువల్లోని మురుగు నీరు సజావుగా ప్రవహించేలా చేయడంతో పాటు, రహదారుల పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం వల్ల పరిసరాలు మరింత శుభ్రంగా, ఆహ్లాదకరం గా మారాయి. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే చొరవ స్వచ్ఛతా కార్యక్రమంలో ఆమె చూపిన నాయకత్వాన్ని ఎంతగానో ప్రశంసించారు."స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తం గా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛతను ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టబడిన ఒక ప్రతిష్ఠాత్మక కార్యక్రమం. ఈ కార్యక్రమంలో భాగంగా, నందిగామలో జరిగిన ఈ కార్యకలాపం స్థానికంగా స్వచ్ఛతపై అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషించింది. తంగిరాల సౌమ్య నాయకత్వంలో నందిగామ నియోజకవర్గం స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో ముందడుగు వేస్తోంది. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం, స్థానిక ప్రజలు కార్యకర్తలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి, నందిగామను ఒక ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు సౌమ్య కట్టుబడి ఉన్నారని స్థానిక ప్రజలు వాపోయారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, అధికారులు, శానిటేషన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు ప్రతినిధి, ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**
పెనుగంచిప్రోలు గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం మంజూరు చేసిన లైసెన్స్ (గుర్తింపు కార్డులను) అర్హులైన వారికి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కూలి వర్గాల, కార్మికుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. కల్లుగీత కార్మికులు సమాజంలో కష్టపడి పనిచేసే వర్గం. వారికి గుర్తింపు ఇవ్వడం, వారి హక్కులను రక్షించడం ప్రభుత్వ ధర్మం. ఈ లైసెన్స్ కార్డుల ద్వారా వారికి భవిష్యత్తులో ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు లభిస్తాయి" అని పేర్కొన్నారు. అంతేకాకుండా, కల్లుగీత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రత్యేక బీమా పథకాలు, ఆర్థిక సాయం, సంక్షేమ చర్యలను తీసుకువస్తోందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతల సీతారామయ్య, వేగినేటి గోపాలకృష్ణ, కర్ల వెంకటనారాయణ, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, కాకాని బ్రహ్మం, చుంచు రమేష్, వెల్ది శ్రీనివాసరావు, కర్ల కోటేశ్వరి, మురుకుట్ల వెంకటేశ్వరరావు (బొజ్జయ్య, బక్కయ్య) చెరుకూరు జనార్ధన్, కొత్తపల్లి సతీష్, గింజపల్లి గోపి, ఐలపోగు వెంకటేశ్వరరావు, ముండ్లపాటి రాము, కంచేటి రమేష్, తాటిపూడి సత్యం, భూక్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్వర్ణాంధ్ర 2047 సంకల్పంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి, అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీఐ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, ఎస్సై రాజు, కౌన్సిలర్లు నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాహన మిత్ర ద్వారా ఆటో కార్మికుడికి 25 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలి

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**



సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సి హెచ్ శ్రీనివాస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు.
ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో కార్మికులకి ఒక సాధికార సంస్థ ఏర్పాటు చేస్తామని చెప్పింది. అధిక పెనాల్టీలు వేసేటువంటి జీవో నెంబర్ 21 రద్దు చేస్తామని. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని వాహన మిత్ర పథకం కింద 15 వేల రూపాయలు వేట డ్రైవర్లకు ఇస్తామని హామీ ఇచ్చారు. 14 మాసాలైనా ఆటో కార్మికుల ఆదుకోవడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపట్టలేదు. ఫ్రీ బస్సు పథకం మహిళలకు ఉచితంగా ప్రవేశపెట్టారు. సంతోషం అభినందనలు. అదే సందర్భం లో ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతిన్న పరిస్థితి గత ఏడు రోజులుగా చూస్తున్నప్పుడు ఆటో కార్మికులకు సర్వీస్ లేక కిరాయి లేక ఆదాయం పడిపోయి. ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి వెంటనే ప్రభుత్వం ప్రతి ఆటో కార్మికుడికి సంవత్సరానికి 25 వేల రూపాయలు చొప్పున వాన మిత్ర పథకం కింద ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తాను. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలను కూడా అమలు చేయాలని చెప్పేసి విజ్ఞప్తి చేస్తాను.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకి సన్నార్థం అవుతాం అని చెప్పేసి హెచ్చరిస్తాను. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె. గోపాల్, ఆటో కార్మిక సమావేశంలో యూనియన్ నాయకులు రవి, బాబు, ఖాసీం, వెంకటరత్నం, గోపి తదితరులు పాల్గొన్నారు.

## 10,87,000 /- (పది లక్షల, ఎనబై ఏడు వేల రూపాయల) చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందినవారు వివిధ అనారోగ్య కారణాల చేత ప్రైవేట్ హాస్పటల్ నందు చికిత్స చేయించుకుని అనంతరం ఆ బిల్లులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా ఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే వారి నివాసంలో బాధితులకు స్వయంగా చెక్కులను అందజేశారు. జగ్గయ్యపేట మండలంలోని వివిధ గ్రామాలు బాణావతు మాత్రియ 3,85,000 /- (వేదాద్రి) , సోంపొంగు ఏసు 78,651/- తెల్ల మేకల కోటయ్య 18,000/- (మల్కాపురం), కొజ్జా వీరబాబు 68,770 /-, చెన్నైల నరసింహ 12,000/-, (షేర్ మహమ్మద్ పేట), హరి సీత 60,900/- , ఆదూరి నాని 39,883 /-, బద్దుల రామచంద్రరావు 36,093/-, కొప్పుల వంశీ 55,520 /-, బొడ్డు సూర్య కుమారి 14,000 /- (గౌరవరం), బాణావతు సరస్వతి 23,920 /- (జయంతిపురం), అనుమాల రేవాన్స్ 40,000/- ఆనంగి నాగవేణి 10,187 /-, వేముల చిన్న పుల్లమ్మ 30,786 /- (బలుసుపాడు), భూక్య ప్రేమ్ కుమార్ 60,800/- (రెడ్యా నాయక్ తండ), శివరాత్రి వెంకట సాయి 23,400/-, చేవుల వినయ్ 14,100 /-, దేవరకొండ సత్యనారాయణ 20,000 /- (చిల్లకల్లు), కొప్పుల శివ రావమ్మ 20,524 /-(గండ్రాయి), మైలా కృష్ణారెడ్డి 30,000/-,(బూదవాడ), చిరుమామిళ్ల కవిత 25,574 /- (అన్నవరం) లకు చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గడ్డం హుస్సేన్, ముత్తవరపు వెంకటేష్, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభ లకు తరలి వెళ్ళిన జగ్గయ్యపేట సిపిఐ బృందం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**




జగ్గయ్యపేట పట్టణం నుండి ఒంగోలులో జరుగుతున్న భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ 28 వ రాష్ట్ర మహాసభలకు సిపిఐ జగ్గయ్యపేట బృందం బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ యన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు, సిపిఐ జగ్గయ్యపేట నియోజక వర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, సిపిఐ మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు నంబూరి చలపతిరావు, షేక్ మీరా, రాణి,కుమారి, ఆదెమ్మ, ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు, ఏ.ఐ.యస్.యఫ్ కార్యదర్శి షేక్ చాందు, నాయకులు తురకా రాంబాబు, ఫ్రాన్సీస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం వీఆర్వో ఆత్మహత్యాయత్నం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**



జగ్గయ్యపేట మండలం అన్నవరంలో వీఆర్వోగా పనిచేస్తున్న వరలక్ష్మీ శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆమె గ్రామ శివారు లో అపస్మారక స్థితిలో పడి ఉండగా గమనించిన గ్రామస్థు లు వెంటనే ఆమెను సమీపం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. (పై అధికారుల ఒత్తిడి వల్ల అన్న సమాచారం) ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అభిమాని కుటుంబాన్ని పరామర్శించిన ఉదయభాను



**జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు23 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలం, ధర్మవరప్పాడు తండాకు చెందిన భూక్యా గామిలి బాయ్ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.